క్లుప్తంగా

ఓటమికి కృంగిపోవద్దు



బహుమతి అందజేస్తున్న సోమిరెడ్డి

నంగునూరు(సిద్దిపేట): క్రీడాకారులు ఓటమికి కృంగిపోకుండా తమ ప్రతిభను మెరుగుపరచుకోవాలని ఆయిల్‌పామ్ ఫార్మర్స్ ఫెడరేషన్ మాజీ చైర్మన్ ఎడ్ల సోమిరెడ్డి పిలుపునిచ్చారు. హన్మస్ భాస్కర్‌రెడ్డి జ్ఞాపకార్థం గట్లమల్యాలలో జరిగిన క్రికెట్ పోటీలో గెలుపొందిన జట్లకు ఆదివారం ట్రోఫీలను అందజేశారు. ప్రథమ బహుమతి సాధించిన వడ్డెర కింగ్స్‌కు రూ.6,500, ద్వితీయ బహుమతి సాధించిన ముదిరాజ్ కింగ్స్ జట్టుకు రూ.3,500 అందజేశారు. కార్యక్రమంలో వేణుగోపాలాచారి, మాధరెడ్డి, నాని తదితరులు పాల్గొన్నారు.

కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

దుబ్బాక: నియోజకవర్గంలోని పలు గ్రామాల్లో ఐకేపీ ఆధ్వర్యంలో సోమవారం ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్‌రెడ్డి ప్రారంభించనున్నారు. మండలంలోని అప్పనపల్లి, మిరుదొడ్డి మండలం ధర్మారంతోపాటు తొగుట, దౌల్తాబాద్, రాయపోల్ మండలాల్లో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించేందుకు అధికారులు ఏర్పాట్లు పూర్తి చేశారు.

లింగమూర్తికి సన్మానం



సన్మానిస్తున్న క్రీడా సంఘాల నాయకులు

హుస్నాబాద్: సిద్దిపేట జిల్లా గ్రంథాలయ సంస్థ నూతన చైర్మన్‌గా కేడం లింగమూర్తిని నియమించిన సందర్భంగా పలు క్రీడా సంఘాల బాధ్యులు ఆదివారం ఆయనను సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ లింగమూర్తి క్రీడాకారుడు కావడం వల్లే అనేక పదవులను చేపట్టి ఈ ప్రాంతానికి వన్నె తెచ్చారన్నారు. కరీంనగర్ జిల్లా యోగా అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి నాగిరెడ్డి సిద్దారెడ్డి, సిద్దిపేట జిల్లా సైక్లింగ్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి జంగపల్లి వెంకటనర్సయ్య, ఉపాధ్యాయుడు కె.శ్రీనివాస్, కనకరాజు అభినందించారు.

బీఆర్‌ఎస్ కోవర్టులకు అవకాశం ఇవ్వొద్దు



మాట్లాడుతున్న కాంగ్రెస్ నాయకులు

సిద్దిపేటఅర్బన్: ఇందిరమ్మ కమిటీలలో పార్టీ కోసం శ్రమించిన వారిని కాదని బీఆర్‌ఎస్ కోవర్టులకు అవకాశం ఇవ్వొద్దని అర్బన్ మండలం మిట్టపల్లి కాంగ్రెస్ నాయకులు రాజుపేట రంజిత్, సలివేరి నవీన్ కోరారు. గ్రామంలో ఆదివారం నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడారు. బీఆర్‌ఎస్ ప్రభుత్వ హయాంలో కాంగ్రెస్ జెండా మోసిన కార్యకర్తలను కాదని ఇటీవల పార్టీలో చేరిన బీఆర్‌ఎస్ కోవర్టులకు ప్రాధాన్యం ఇస్తున్నారని మండిపడ్డారు. గ్రామంలో కొంత మంది తమకు నచ్చిన వారిని ఇందిరమ్మ కమిటీలో వేస్తున్నారని వాపోయారు. పార్టీ మండల నాయకత్వానికి ఫిర్యాదు చేసినా చర్యలు తీసుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. సమావేశంలో విష్ణు, శేఖర్, రాకేశ్, నర్సింహులు పాల్గొన్నారు.

అంబేడ్కర్ విగ్రహానికి అవమానం



నాయకులతో మాట్లాడుతున్న సీఐ శ్రీను

బెజ్జంకి(సిద్దిపేట): మండలంలోని లక్ష్మీపూర్‌లోని పంచాయతీ వద్ద గల అంబేడ్కర్ విగ్రహానికి శనివారం రాత్రి అవమానం జరిగింది. విగ్రహం మెడలోని పూలమాలను కిందపడేసి తొక్కి అవమానించిన చిలువేరి రాజిరెడ్డిపై చర్య తీసుకోవాలని అంబేడ్కర్ సంఘం గ్రామశాఖ నాయకులు ఆదివారం పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఘటనా స్థలానికి చేరుకున్న రూరల్ సీఐ శ్రీను అంబేడ్కర్ సంఘం నాయకులతో మాట్లాడారు. వారి డిమాండ్ మేరకు రాజిరెడ్డిచేత విగ్రహానికి క్షీరాభిషేకం చేయించి పూలమాల వేయించడంతో వివాదం సద్దుమణిగింది. కార్యక్రమంలో చిన్నకోడూర్ ఎస్‌ఐ బాలకృష్ణ, ఏఎస్‌ఐ శంకర్‌రావు, అంబేడ్కర్ సంఘం నాయకులు పాల్గొన్నారు.

అంబరాన్నంటిన దసరా సంబురం

జిల్లాలోని అన్ని మండలాలు, గ్రామాలలో శనివారం దసరా సంబురాలు అంబరాన్నంటాయి. దేవీ శరన్నవరాత్రోత్సవాల ముగింపులో భాగంగా దుర్గామాత మండపాలు, వివిధ ఆలయాలు భక్తులతో కిటకిటలాడాయి. ప్రజలు కొత్త బట్టలు ధరించి పాలపిట్టలను తిలకించడానికి ఆయా గ్రామాల శివారు ప్రాంతాలకు తరలివెళ్లారు. జమ్మి ఆకులతో పాటు, వరి, కంకులను బంగారంగా ఒకరికొకరు ఇచ్చిపుచ్చుకుని అలై బలై తీసుకుంటూ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. వేడుకల్లో భాగంగా వివిధ ఆలయాల వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు. శమి పూజల అనంతరం రావణ దహన కాండ నిర్వహించారు. శరన్నవరాత్రి ముగింపు సందర్భంగా అమ్మవారి విగ్రహాలను నిమజ్జనం చేశారు.



కొమురవెల్లి(సిద్దిపేట): మల్లన్న ఆలయంలో జమ్మిచెట్టుకు పూజలు చేస్తున్న అర్చకులు, అధికారులు



దుబ్బాకరూరల్: జమ్మిచెట్టుకు పూజ చేస్తున్న ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్‌రెడ్డి



దుబ్బాకటౌన్: పూజల్లో పాల్గొన్న మున్సిపల్ చైర్‌పర్సన్ వనిత తదితరులు



చిన్నకోడూరు(సిద్దిపేట): రావణ దహనానికి సిద్ధమైన యువకులు



మిరుదొడ్డి(దుబ్బాక): దేవతా విగ్రహాల ఊరేగింపులో పాల్గొన్న భక్తులు



జగదేవ్‌పూర్(గజ్వేల్): దసరా ఉత్సవాల్లో పాల్గొన్న యువకులు



బెజ్జంకి(సిద్దిపేట): వేడుకలలో పాల్గొన్న ఎమ్మెల్యే సత్యనారాయణ



ప్రశాంత్‌నగర్(సిద్దిపేట): హాస్యనటుడు సదన్నకు సన్మానం



మద్దూరు(హుస్నాబాద్): లద్నూరులో..



నంగునూరు(సిద్దిపేట): పాలమాకులలో..



హుస్నాబాద్‌రూరల్: పొట్లపల్లిలో..



దుబ్బాక: నిమజ్జన ఊరేగింపులో ..



కోహెడరూరల్(హుస్నాబాద్): రాంచంద్రపూర్‌లో..



కొండపాక(గజ్వేల్): పూజల్లో పాల్గొన్న మాజీ మంత్రి వేణుగోపాలచారి



గజ్వేల్‌లో పాలపిట్టను చూపుతున్న వంటేరు ప్రతాప్‌రెడ్డి

సాయిబాబా మరణం తీరని లోటు

హుస్నాబాద్/దుబ్బాక: ఢిల్లీ ప్రొఫెసర్ జీఎన్ సాయిబాబా మరణం బడుగు, బలహీన వర్గాల ప్రజలకు తీరని లోటని వివిధ ప్రజాసంఘాల నేతలు ఆవేదన వ్యక్తం చేశారు. ఆయన మరణాన్ని చింతిస్తూ స్థానిక అంబేడ్కర్ చౌరస్తాలో ఆదివారం దళిత, ప్రజా సంఘాల నేతలు నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజల హక్కుల కోసం ప్రశ్నించినందుకు బీజేపీ ప్రభుత్వం సాయిబాబాను అక్రమంగా అరెస్టు చేయించి జైలులో నిర్బంధించారని ఆవేదన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో సంపత్ కుమార్, వీరన్న యాదవ్, కొమురయ్య, రవీందర్, సుధాకర్, చంద్రమౌళి, మల్లేశ్ తదితరులు ఉన్నారు. 90 శాతానికి పైగా అంగవైకల్యం ఉండి, వీల్‌చైర్‌కే పరిమితమైన ఆయనకు మావోయిస్టులతో సంబంధాలు ఉన్నాయనే ఆరోపణలతో నాగపూర్ జైలులోని అండాసెల్‌లో ఉంచడం దారుణమని తెలంగాణ ఉద్యమకారుడు, కవి వంగాల



నివాళులర్పిస్తున్న ప్రజాసంఘాల నేతలు

సంతోష్, బీఆర్‌ఎస్ రాష్ట్ర నాయకుడు సోలిపేట సతీశ్‌రెడ్డి, ఉద్యమకారులు ఆస స్వామి, పర్స కృష్ణ, మాజీ సర్పంచ్ వేముల మల్లేశంగౌడ్ వేర్వేరు ప్రకటనల్లో పేర్కొన్నారు. 9ఏళ్ల జైలు జీవితం అనంతరం గత మార్చిలో కోర్టు ఆయనను నిర్దోషిగా ప్రకటించిందని తెలిపారు. జైలులో చిత్రహింసలకు గురై అనారోగ్యం పాలయ్యారని, ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందడం కలిచివేసిందని వాపోయారు.

రావణ దహనం సరికాదు

రామ్‌లీలను వ్యతిరేకిస్తూ పోలీసులకు ఫిర్యాదు

హుస్నాబాద్: రామ్‌లీల పేరుతో రావణుడి బొమ్మలను దహనం చేస్తూ ప్రజల మనోభావాలు దెబ్బతీయవద్దని పలువురు వక్తలు కోరారు. విజయదశమి సందర్భంగా పట్టణంలోని అంబేడ్కర్ చౌరస్తాలో దళిత, బహుజన, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో శనివారం లంకాధిపతి రావణాసురుడి వర్ధంతి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శ్రీలంక అనే గణ రాజ్యాన్ని రావణుడు సుభిక్షంగా పరిపాలించాడన్నారు. దానిని కొందరు వక్రీకరిస్తూ రావణుడిని క్రూరుడిగా చిత్రీకరించారని ఆవేదన వ్యక్తం చేశారు. బీసీ, ఎస్సీ, ఎస్టీలు ఐక్యంగా బహుజన రాజ్యం కోసం శ్రమించాలని పిలుపునిచ్చారు. రామ్‌లీల పేరుతో ఆయన బొమ్మలను దహనం చేయడం



నినాదాలు చేస్తున్న నాయకులు

అమానుషమని, రాజ్యాంగ విరుద్ధమని వాపోయారు. హుస్నాబాద్‌లో తలపెట్టిన రామ్‌లీల కార్యక్రమాన్ని నిలిపివేయాలని కోరుతూ పోలీసులకు ఫిర్యాదు చేశారు. కార్యక్రమంలో వివిధ సంఘాల నాయకులు వీరన్న యాదవ్, కొమురయ్య, మల్లేశం, సంపత్ కుమార్, కొమురయ్య, వెంకట్, చంద్రమౌళి, బాలు, కమలమ్మ, రవి తదితరులు ఉన్నారు.

అసాంఘిక కార్యక్రమాలకు ఆస్కారం ఇవ్వొద్దు

టూటౌన్ సీఐ ఉపేందర్

ప్రశాంత్‌నగర్(సిద్దిపేట): అసాంఘిక కార్యక్రమాలకు ఎలాంటి ఆస్కారం ఇవ్వకుండా కాలనీ వాసులు చర్యలు తీసుకోవాలని టూ టౌన్ సీఐ ఉపేందర్ సూచించారు. కేసీఆర్ నగర్ డబుల్ బెడ్రూం కాలనీలో ఆదివారం కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రాం నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ ఉపేందర్ కాలనీ వాసులతో మాట్లాడారు. కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రాం ద్వారా సమస్యలను గుర్తించే అవకాశం ఉందని చెప్పారు. కాలనీ వాసులు ఎదుర్కొంటున్న సమస్యల గురించి అడిగి తెలుసుకున్నారు. కొత్త వ్యక్తులు, నేరస్తులు షెల్టర్ తీసుకుంటున్నారా



కాలనీ వాసులతో మాట్లాడుతున్న సీఐ

అని ఆరా తీశారు. కాలనీలో బెల్ట్ షాపులు నిర్వహిస్తే తగిన చర్యలు తీసుకుంటామని, గంజాయి, డ్రగ్స్, సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలని సూచించారు. కార్యక్రమంలో పోలీసులు, సిబ్బంది పాల్గొన్నారు.

కేతకీలో ఎమ్మెల్యే పూజలు

ఝరాసంగం(జహీరాబాద్): మొగలివనంలో వెలసిన కేతకీ సంగమేశ్వర ఆలయంలో బీదర్ సౌత్ ఎమ్మెల్యే శైలేందర్ బిల్దాలె ఆదివారం కుటుంబ సభ్యులతో కలిసి పూజలు చేశారు. వారికి అర్చకులు పూర్ణకుంభంతో ఘనంగా స్వాగతం పలికారు. గర్భగుడిలోని పార్వతీపరమేశ్వరులకు అభిషేకం, కుంకుమార్చన, మహా మంగళహారతి తదితర పూజలు చేసి మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం ఆలయ అర్చకులు పూలమాల, శాలువాతో సన్మానించి, స్వామివారి తీర్థ ప్రసాదాలు అందజేశారు.



పూజల్లో పాల్గొన్న ఎమ్మెల్యే తదితరులు

కార్యక్రమంలో ఆలయ అర్చకులు, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

పూర్వ విద్యార్థుల సాయం

అక్కన్నపేట(హుస్నాబాద్): మండలం ముంపు గుడాటిపల్లి గ్రామంలో ఇటీవల విద్యుత్ షాక్‌తో మృతి చెందిన తిరుపతి కుటుంబ సభ్యులకు అతడి పదో తరగతి బ్యాచ్ స్నేహితులు అండగా నిలిచారు. ఆదివారం వారు రూ.20వేలు ఆర్థిక సాయం, బియ్యం బస్తాను అందజేశారు. కార్యక్రమంలో కర్ణాకర్ తదితరులు ఉన్నారు.



ఆర్థిక సాయం అందజేస్తున్న స్నేహితులు

‘భగీరథ’ను నిర్వీర్యం చేస్తున్న ప్రభుత్వం

నారాయణఖేడ్: ప్రజలకు స్వచ్ఛమైన తాగునీటిని అందించాలనే ఉద్దేశంతో బీఆర్‌ఎస్ ప్రవేశపెట్టిన మిషన్ భగీరథ పథకాన్ని ప్రభుత్వం నిర్వీర్యం చేస్తోందని మాజీ ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. సంజీవన్‌రావుపేట్‌లో కలుషిత నీరు తాగి అస్వస్థతకు గురై ఖేడ్ ప్రాంతీయ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న బాధితులను ఆదివారం ఆయన పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వం స్వచ్ఛమైన తాగునీటిని అందించే పరిస్థితిలో లేకపోవడం వల్లే కలుషితనీరు తాగి గ్రామస్తులు ఆస్పత్రుల చుట్టూ తిరుగుతున్నారన్నారు. ఆయన వెంట మండల బీఆర్‌ఎస్ అధ్యక్షుడు పరమేశ్, మున్సిపల్ మాజీ చైర్మన్



బాధితుడిని పరామర్శిస్తున్న భూపాల్‌రెడ్డి

నజీబ్, పరశురాం, పట్టణ పార్టీ అధ్యక్షుడు నగేశ్, సాయిరెడ్డి, నవాబ్, సంగప్ప తదితరులు ఉన్నారు.

తులసీరాం రాథోడ్‌కు సన్మానం

జహీరాబాద్ టౌన్: తెలంగాణ బంజారా ఎంప్లాయీస్ సేవా సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తులసీరాం రాథోడ్‌కు డాక్టరేట్ లభించిన సందర్భంగా ఆదివారం ఏఐటీఎఫ్ నాయకులు ఆయనను శాలువాతో సన్మానించి, జ్ఞాపికను బహూకరించారు. ఏఐటీఎఫ్ రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షుడు వినయ్ పవార్ మాట్లాడుతూ.. తులసీరాం రాథోడ్ ఉపాధ్యాయ వృత్తిలో కొనసాగుతూ గిరిజనులను చైతన్య పరిచేందుకు 30 సంవత్సరాలుగా కృషి చేస్తున్నారని కొనియాడారు. గిరిజనుల కోసం



రాథోడ్ దంపతులను సన్మానిస్తున్న నాయకులు

మరిన్ని సేవలు అందించాలని కోరారు. కార్యక్రమంలో సంఘం నాయకులు అశోక్‌జాదవ్, గోవింద్, ఉపాధ్యాయులు ధర్మం సింగ్ పాల్గొన్నారు.

రతన్‌టాటాకు బీజేపీ నేతల నివాళి

గజ్వేల్‌రూరల్: ప్రముఖ పారిశ్రామికవేత్త, టాటా సన్స్ గ్రూప్ చైర్మన్ రతన్ నోవల్‌టాటా మృతి దేశానికి తీరనిలోటని బీజేపీ నాయకులు పేర్కొన్నారు. గజ్వేల్‌లో ఆదివారం ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రతన్‌టాటా సారథ్యంలో అన్నిరంగాల్లో టాటా వ్యాపార సామ్రాజ్యాన్ని విస్తరింపజేసి ప్రపంచ దేశాలకు భారతదేశ ఔనత్యాన్ని చాటారని గుర్తు చేశారు. పారిశ్రామికవేత్తగానే కాకుండా సామాజిక సేవలో ఆయనను మించిన ధాతృత్వవాది ఎవరూలేరని కొనియాడారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

నూతన నియామకం

బెజ్జంకి(సిద్దిపేట): మండలంలోని కల్లెపెల్లి ప్రభుత్వ ఉద్యోగుల కార్యవర్గాన్ని ఆ సంఘం గౌరవ అధ్యక్షుడు రోల్ల రాములు ఆధ్వర్యంలో ఆదివారం నియామకం చేశారు. అధ్యక్షుడిగా చెలుకల తిరుపతిరెడ్డి, ప్రధాన కార్యదర్శిగా బిగుల్ల రాజయ్య, కార్యవర్గ సభ్యులుగా అమీరొద్దిన్, పబ్బతి రాజరత్నం, బిగుల్ల బాబు, నిశాని మహేందర్, కొండ రమేశ్, బుర్ర పరశురాం, వడ్లకొండ పరశురాములు, కెంగర్ల మోహన్‌ను ఎంపిక చేశారు. ఈ సందర్భంగా నూతన కమిటీ సభ్యులు మాట్లాడుతూ గ్రామంలో అవసరమైన విద్య, సామాజిక వసతుల కల్పనకు కృషి చేస్తామన్నారు.

నేడు ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

అక్కన్నపేట(హుస్నాబాద్): ఐకేపీ ఆధ్వర్యంలో మండలంలో ఉన్న అంతక్కపేటలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేశామని ఐకేపీ ఏపీఎం శ్రీనివాస్ ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. సోమవారం కలెక్టర్ మను చౌదరి దానిని ప్రారంభిస్తారని ఆయన తెలిపారు.

ఎమ్మెల్యే ప్రభాకర్‌రెడ్డికి ఆహ్వానం

చేగుంట(తూప్రాన్): మండలంలోని చందాయిపేట లో వీరహనుమాన్ ఆలయ వార్షికోత్సవంలో పాల్గొనాలని దుబ్బాక ఎమ్మెల్యే ప్రభాకర్‌రెడ్డికి ఆహ్వాన పత్రిక అందించినట్లు మాజీ ఎంపీటీసీ నగేశ్ తెలిపారు. దుబ్బాకలో ఎమ్మెల్యేను కలిసి ఈ నెల 15 నుంచి 17 వరకు నిర్వహించే వీరహనుమాన్ ఆలయ వార్షికోత్సవ పూజలకు రావాలని కోరినట్లు చెప్పారు.



ఆహ్వాన పత్రిక అందిస్తున్న చందాయిపేట నాయకులు

ప్రతి కార్యకర్తను కాపాడుకుంటాం

కార్పొరేటర్ మెట్టు కుమార్‌యాదవ్

పటాన్ చెరు టౌన్: బీఆర్‌ఎస్ పార్టీ ప్రతి కార్యకర్తను కాపాడుకుంటుందని కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్ అన్నారు. పటాన్‌చెరు డివిజన్‌లోని జేపీ కాలనీలో పార్టీ కోసం కష్టపడుతున్న 18 మంది మహిళా కార్యకర్తలకు ఆదివారం ఆయన స్కూటీలను అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. పటాన్‌చెరులో బీఆర్‌ఎస్ పార్టీ మూడు దఫాలుగా అధికారంలోకి రావడానికి మహిళా కార్యకర్తల కృషి ఎంతో ఉందన్నారు. అనంతరం మహిళా కార్యకర్తలు మాట్లాడుతూ పది సంవత్సరాలుగా బీఆర్‌ఎస్ పార్టీ విజయం కోసం ఎంతో శ్రమించామని, ఎవరూ సరైన గుర్తింపు ఇవ్వలేదని,



స్కూటీలను అందజేస్తున్న కుమార్‌యాదవ్

కాని కార్పొరేటర్ మెట్టుకుమార్ యాదవ్ గుర్తించి ఎలక్ట్రికల్ స్కూటీలు అందజేయడం సంతోషంగా ఉందని చెప్పారు. ఆయనకు రుణపడి ఉంటామన్నారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ పార్టీ మహిళా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.